జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 6 | మార్చి | 2025 ◆ పేజీలు : 5

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 05, ప్రజాజ్యోతి :*



ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా లక్ష్మీదేవి పల్లిలోని నలంద జూనియర్ కళాశాల నందు గల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త గూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంక టేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ ప్లాంట్ లో కాపర్ కేబుల్ చోరీ!

2 లో..



◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
- గతంలో అనేక దొంగతనాలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు
- ఆగని చోరీలు
- తెలివిగా చోరీలకు పాల్పడుతున్న దుండగులు
- ఏలాంటి క్లూస్ దొరకకుండా జాగ్రత్తలు

**సింగరేణి సంస్థ ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేందుకు కొన్ని ఏరియాలలో రూ. కోట్ల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా 2021న ఇల్లందు ఏరియాలో 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ప్రారంభించారు. సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభమైనప్పటి నుంచి సోలార్ ఉత్పత్తి సజావుగానే వస్తుంది. కానీ ఆ ప్రాంతంలో వరుస చోరీల వల్ల సంస్థ, అధికారులు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది.**



## విద్యార్థులకు హాని కలిగితే ఎవరు బాధ్యులు?

*టేకులపల్లి, మార్చి 05, ప్రజాజ్యోతి :*

టేకులపల్లి మండలం కోయగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులను ట్రాలీలలో కుక్కి ప్రమాద భరితంగా తరలించి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం డిప్యూటీ వార్డెన్లు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని ఆరోపిస్తున్నారు. బుధవారం ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి విద్యార్థులను తర లించే క్రమంలో కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులను రెండు ట్రాలీలలో కుక్కి ప్రమాద భరి తంగా ట్రాలీ టాప్ పై కూర్చోబెట్టి తరలించడం శోచనీయం విద్యార్థులను సుర క్షితంగా తరలించాలని కనీస ఆలోచన కూడా లేకుండా  ప్రమాద భరితంగా విద్యార్థులను ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పంపించడం చర్చనీయాంశంగా మారింది మార్గమధ్యలో ఏదైనా అనుకోకుండా హాని కలిగితే దానికి ఎవరు బాధ్యులు  ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులను ఆర్టీసీ సంబంధించిన బస్సులో, మనుషులు ప్రయాణించే ఆటోలలోనూ, వారిని వేరే ప్రదేశాలకు తీసుకువెళ్లాలి కానీ విద్యా ర్థుల ప్రాణాలు లెక్క చేయకుండా ట్రాలీలలో తీసుకపోవడం దేనికి సంకేతం అని టేకులపల్లి మండల ప్రజలు, విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎంపీ బలరాంనాయక్



*భద్రాచలం, మార్చి 5, ప్రజాజ్యోతి :*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని మహబూబాబాద్ ఎంపీ పోరిక బల రాంనాయక్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా ధ్వజస్తంభం వద్ద, గర్భగుడిలో స్వామివారికి పూజలు చేశారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందచే శారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు

మిగతా 2 లో...

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

*కొత్తగూడెం, మార్చి 5, ప్రజాజ్యోతి :*

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు ప్రారంభ మయ్యాయి. ఒక వైపు మండుతున్న ఎండలను లెక్క చేయకుండా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే హాజరయ్యారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 72 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జన రల్ విభాగంలో 16317 విద్యార్థులకు గాను



2 లో...

## నేడు శ్రీరామనవమి పట్టాభిషేకం ఏర్పాట్లపై సమీక్ష

**–కలెక్టర్ జితేష్ వి పాటిల్**




*భద్రాచలం, మార్చి 5 ప్రజాజ్యోతి :*

ఏప్రిల్ 6, 7 తేదీల్లో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించ తలపెట్టిన శ్రీరామనవమి పట్టాభిషేకం ఏర్పాట్లకు సంబంధించి గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ఉంటుందని, అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. స్వామివారి కల్యాణం, పట్టాభిషేకం తిలకించేందుకు వచ్చే భక్తులకు అన్నిరకాల వసతి సౌకర్యాలు కల్పించేందుకు. సమగ్ర సమాచారంతో అధికారులు సమావేశానికి రావాలని కలెక్టర్ కోరారు.

# సోలార్ ప్లాంట్ లో కాపర్ కేబుల్ చోరీ!

**ఇల్లందు, మార్చి 5, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేందుకు కొన్ని ఏరియాలలో రూ. కోట్ల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా 2021న ఇల్లందు ఏరియాలో 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ప్రారంభించారు. సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభమైనప్పటి నుంచి సోలార్ ఉత్పత్తి సజావుగానే వస్తుంది. కానీ ఆ ప్రాంతంలో వరుస చోరీల వల్ల సంస్థ, అధికారులు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. గతంలో పలు దొంగతనాలు జరిగినప్పటికీ గద్దనెల 26న మరల చోరీ జరిగి సుమారుగా 100 మీటర్ల కాపర్ కేబుల్ మాయమైనట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. సోలార్ ప్లాంట్ లో దొంగతనం జరిగిన క్రమంలో గతంలో చోరీకి వచ్చిన వ్యక్తికి సంబంధించిన మొబైల్ ఫోన్ ను, అదేవిధంగా ఒక వ్యక్తిని సైతం పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. అయినా గాని సోలార్ పవర్ పాయింట్ లో చోరీలు మాత్రం ఆగడం లేదనేది వాస్తవం. అసలు సోలార్ పవర్ ప్లాంట్ లో వరుస దొంగతనం జరగడానికి ప్రధానంగా నిర్మానుష్యమైన ప్రాంతం, పైగా జన సంతారం లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందనేది తెలుస్తుంది. ఈ వరుస చోరీలతో అప్రమత్తమైన అధికారులు గతంలో ఖమ్మం జిల్లా ఎస్పీ, కారేపల్లి సిఐ, ఎస్సై లను కలిసి చోరీలను అరికట్టేందుకు సహకరించాలని కోరినట్లు సమాచారం. సోలార్ ప్లాంట్ కోసం సమస్త సుమారుగా రూ. 150 కోట్లను వెచ్చించినట్లు తెలుస్తుంది. 5 ఏళ్లలో నిరంతరంగా సోలార్ పవర్ ఉత్పత్తి జరిగితే సంస్థ వెచ్చించిన రూ. 150 కోట్లు వచ్చే పరిస్థితి ఉంటుంది. కానీ వరుస చోరీలు జరుగుతుండడంతో సంవత్సరపు కొంత నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు. ముఖ్యంగా సోలార్ ప్లాంట్ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల సైతం వరుస దొంగతనాలకు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలుస్తుంది. ఇటు పోలీసులు, అటు సింగరేణి సెక్యూరిటీ విభాగంతో పాటు సోలార్ ప్లాంట్ ప్రైవేట్ సెక్యూరిటీ విభాగం వారు గస్తీ నిర్వహిస్తున్న కానీ ఏదో ఒక రూపంలో చోరీలు జరుగుతూనే ఉన్నాయి. చోరీలకు పాల్పడేవారు ఎలాంటి క్లూస్ దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు స్పష్టమవుతుంది.

### చోరీలపై మరింత నిఘా:

**అంజిరెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి, ఇల్లందు ఏరియా**

సోలార్ ప్లాంట్ లో వరుస చోరీల నేపథ్యంలో మరింత నిఘా పెట్టాం. సింగరేణి సెక్యూరిటీ, సోలార్ పవర్ ప్లాంట్ కాంట్రాక్టు ప్రైవేట్ సెక్యూరిటీ విభాగం సహకారాలతో మరలా చోరీలు జరగకుండా జాగ్రత్తలు వహిస్తాం. చోరీలు జరగడం వల్ల యాజమాన్యానికి కొంత ఇబ్బందులు కలుగుతున్నాయి.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎంపీ బలరాంనాయక్



(మొదటి పేజీ తరువాయి...)

లక్ష్మీతాయారు. అభయాంజనేయస్వామి వార్లను దర్శించి పూజలు చేశారు. ఆలయ విశిష్టతను అర్చకులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు, అధికారులు, స్థానిక నాయకులు తాండ్ర నరసింహారావు ,అన్నెం రామిరెడ్డి ,మహిళ నాయకురాలు వసంతాల రాజేశ్వరి , కట్ట కళ్యాణి,తుమ్మల రాణి ,స్వరూప ,గౌరీ లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



(మొదటి పేజీ తరువాయి...)

15845 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 472 మంది గైర్హాజ రయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2384 విద్యార్థులకు గాను 2187 విద్యార్థులు పరీక్షలు రాసారు. వీరిలో 197 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 18701 విద్యార్థులకు గాను 18032 మంది విద్యార్థులుహాజరయ్యారు. ఖమ్మం జిల్లాలో 669 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 36 సెంటర్లలో పరీక్షలు నిర్వహించగా జనరల్ విభాగంలో 7532 విద్యార్థులకు గాను 7284 మంది విద్యార్థులు హాజరయ్యారు. 248 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2407 మంది విద్యార్థులకు గాను 2162 విద్యార్థులు హాజరు కాగా 248 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 9939 మంది విద్యార్థులకు గాను 9446 విద్యార్థులు హాజరు కాగా వీరిలో 493 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. విపరీతంగా పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా వడదెబ్బ తగలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతీ పరీక్షా కేంద్రానికి ఎఎన్ఎమ్ను ఏర్పాటు చేశారు. మాస్ కాపియింగ్ కు పాల్పడకుండా ప్రతీ పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. మొత్తం మీద మొదటి రోజు పరీక్షలు సజావుగా ప్రారంభం కావడంతో అధికారుల కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,జిల్లా ఎస్పి రోహిత్ రాజులు ప్రశంసించారు.

## చదువును ఇష్టపడి చదవాలి




**ఇల్లందు, మార్చి 5, ప్రజాజ్యోతి:** విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఇల్లందు తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో దన్ సింగ్, ఏటిడిఓ రాధమ్మ, ఎంఈఓ టీవీఎన్ స్వామి లు అన్నారు. ఐటీడీఏ పిఓ రాహుల్ ఆదేశాల మేరకు బుధవారం ఇల్లందు మండల పరిధిలోని ఏహెచ్ఎస్ బొజ్జాయిగూడెం పాఠశాలలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి సహపక్తి భోజనాలు చేశారు. అదేవిధంగా ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి, ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల డా. బన్సీలాల్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దనసరి నాగమణి, హెచ్ఎంలు జగన్, అమర్ సింగ్, శివ, హెచ్డబ్ల్యుఓ సునీత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

### మారుమూలఏజెన్సీప్రాంతాల్లోని యువత ప్రతిభను వెలికి తీసేందుకే : పరితోష్ పంకజ్





**చర్ల,మార్చి 5 (ప్రజా జ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువత ప్రతిభను బయటకు తీసుకొచ్చేందుకు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఈ రోజు (బుధవారం)నుండి మూడు రోజుల పాటు జరగబోయే మండల స్థాయి వాలీబాల్ పోటీలు అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్ )పరితోష్ పంకజ్ ఐపీఎస్ ప్రారంభించారు. చర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్ ఐపీఎస్ పాల్గొన్నారు.భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోజు నుండి ప్రారంభమైన ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 49 గ్రామాల జట్లు నమోదు చేసుకున్నారు.ఇందులో జిల్లాకు సరిహద్దులో ఉన్న చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలలో క్రీడాకారులను కూడా ఆహ్వానించడం జరిగినట్లు ఆయన తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు.యువత చాలా మంది రకరకాల కారణాలతో చదువును మధ్యలోనే ఆపేసి పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నారని అన్నారు.చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చి ప్రత్యేక గుర్తింపు సాధించాలని సూచించారు.క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని,గెలుపోటములు సహజమని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి ఇటీవల మహిళల క్రికెట్లో తనదైన శైలిలో ప్రతిభను కనబరిచి టీమ్ ఇండియా వరల్డ్ కప్ సాధించేలా కృషి చేసిన గొంగిడి త్రిష ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత వారి ప్రతిభను చాటుకునేందుకుకు జిల్లా ఎస్పీ గారి సారథ్యంలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.విద్య,వైద్యం మరియు రవాణా వంటి సౌకర్యాలను కల్పించేందుకు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం జిల్లా పోలీసు శాఖ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.అనంతరం భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ ఈ పాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,పోలీసు వారు చేపట్టే అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తూ వారి భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, మార్చి 5 (ప్రజాజ్యోతి ):** భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## మిరప పంటకు రూ.30వేల గిట్టుబాటు ధర కల్పించాలి –భద్రాచలం ఆర్డీవోకు బీఆర్ఎస్ నేతల వినతి



**భద్రాచలం, మార్చి 5 ప్రజాజ్యోతి** బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణల పిలుపుమేరకు శ్రీ బుధవారం మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నాయకులు భద్రాచలం ఆర్డీవో దామోదరరావును కలిసి కూడా వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ , కోకన్వీనర్ రేపాక పూర్ణచందర్రావుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీలో గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి ఆధారిత దిన రైతాంగం ఎక్కువగా ఉందని, ఆరుగాలం కష్టపడి వరదల కారణంగా నష్టపోయిన మిరప పంటను దిగుబడి చేస్తే ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడంలేదని, మిర్చికి క్వింటాకు రూ.30వేలు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగం పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొల్లం జయప్రేమ్కుమార్, అయినాల రామకృష్ణ, కొండవీటి తమాషాయ్య, కావూరి సీతామహాలక్ష్మి, పితాని భానుప్రసాద్, డానియేల్, ప్రదీప్, ఇమంది నాగేశ్వరరావు, కొలిపాక శివ, ప్రియాంక, రాణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన అధికారులు

*బూర్గంపహాడ్, మార్చి 05 (ప్రజాజ్యోతి):*

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం తహశీల్దార్ ముజాహిద్,ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈఓ యదు సింహరాజు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రతను భోజన వసతులు పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నాదా..రుచి ఎలా ఉన్నదని విద్యార్థులతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుశీల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ పాఠశాలగా యంపిపిఎస్ ముత్తారపుకట్ట

*ఇల్లందు, మార్చి 5, (ప్రజాజ్యోతి):*



జెబిఎస్ ఇల్లందు కాంప్లెక్స్ పరిధిలో ఉత్తమ పాఠశాలగా యంపిపిఎస్ ముత్తారపుకట్ట ఎంపికైనట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లలిత తెలిపారు. బుధవారం జెబిఎస్ ఇల్లందు కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ బాలమేళా కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్ణయించిన 7 అంశాలలో ముత్తారపుకట్ట పాఠశాల అన్ని అంశాలలో ఉత్తమంగా నిలవడంతో కాంప్లెక్స్ స్థాయి ఉత్తమ పాఠశాలగా ప్రకటించడం జరిగిందన్నారు. యంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబ్బాకుల రవి, ఉపాధ్యాయులు ఆరెం రవికుమార్ లను ఇల్లందు యంఈఓ టివిఆర్ఎన్ స్వామి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లలిత, ఎఫ్ఎల్ఎన్ ఆర్పీలు రాజు, శిరీష, కాంప్లెక్స్ సెక్రటరీ కొడెం క్రిష్ణయ్యలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ బాలమేళాలో భాగంగా నిర్వహించిన విద్యార్థుల విద్యా ప్రమాణాల పరీక్షల్లో గెలుపొందిన 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు బహుమతులు ప్రకటించారు. కాంప్లెక్స్ స్థాయి పోటీలలో ముత్తారపుకట్ట పాఠశాల నుండి కిన్నెర జతిన్ 5వ తరగతిలో మొదటి, కల్తీ సుశాంత్ 4వ తరగతిలో మొదటి, 3వ తరగతిలో బొర్రా భవిత శ్రీ ద్వితీయ బహుమతి పొందారన్నారు. యుపిఎస్ మాణిక్యారం నుండి 1వ తరగతిలో మోక్షిత మొదటి, 2వ తరగతిలో తన్విత మొదటి, 3వ తరగతిలో చందు మొదటి బహుమతి పొందారని పేర్కొన్నారు. అదేవిధంగా సీతానగరం, ధర్మారం తండా, శాంతి నగర్ ఎస్టి కాలని, తీగలంచ, వీరాపురం, మామిడిగూడెం, వెంకటాపురం, ఎల్లాపురం, మర్రిగూడెం, జెబిఎస్ ఇల్లందు పాఠశాలల విద్యార్థులకు ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కళ్లజోళ్ల పంపిణీ

*భద్రాచలం టౌన్,మార్చి 5 (ప్రజాజ్యోతి):*



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ వాసవీ అసోసియేషన్, యూఎస్ఏ సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం మంగళవారం నిర్వహించి 5వ బ్యాచ్ 212 మందికి ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎల్ కాంతారావు శ్రీ మాట్లాడుతూ కలెక్టర్ జితేష్ వి పాటిల్ అనుమతి, పీవో రాహుల్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశామని వారికి కృతజ్ఞతలు తెలిపారు. గత నవంబర్ 6 నుంచి నేటివరకు 100 రోజుల కార్యక్రమంలో 1920 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1076 మందిని కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేసి పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్లో 26 బ్యాచ్లుగా దశలవారీగా కంటి ఆపరేషన్లు చేయించి కళ్లజోళ్లను అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 1400 మందికి కళ్లజోళ్ల పంపిణీకి ఎంపిక చేయగా 1200 మందికి కంటి అద్దాలు అందించినట్లు తెలిపారు. మిగిలిన వారికి త్వరలోనే కంటి అద్దాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, తిప్పన సిద్దులు, చారుగుళ్ల శ్రీనివాస్, కామేశ్వరరావు, గోళ్ల భూపతిరావు, రామలింగేశ్వరరావు, పల్లంటి దేశప్ప, స్వామి, సంజీవరావు, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవన్ లో గిరిజన ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు

*భద్రాచలం, మార్చి 5 (ప్రజాజ్యోతి):*



గిరిజన మహిళలు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ద్వారా తయారు చేసే వివిధ రకాల సబ్బులు, షాంపులు, మిల్లెట్ బిస్కెట్లు, కరక్కాయ పౌడర్, తేనె, న్యూట్రిమిక్స్ ఉత్పత్తులు ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో స్టాల్స్ ఏర్పాటు చేయించడం జరిగిందని ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. బుధవారం రాష్ట్రపతి భవన్ లో 43 గిరిజన మహిళల ఉత్పత్తులకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసిన సమాచారం అందిన వెంటనే ఐటీడీఏ పీవో రాహుల్ మూడు ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించిన సిబ్బందిని వారు తయారుచేస్తున్న ఉత్పత్తులతో పాటు పంపించడం జరిగిందని తెలిపారు. 6 నుంచి 9వ తేదీ వరకు గిరిజన మహిళలు తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులు అమ్మకాలు చేయడం జరుగుతుందని, ఈ ప్రోగ్రాంలో మన రాష్ట్రం నుంచే కాకుండా ఏపీ, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన వివిధ రకాల యూనిట్ మహిళలు స్టాల్స్ ఏర్పాటు చేసి ఉత్పత్తుల అమ్మకాలు జరుపుతారన్నారు. భద్రాచలం నుంచి మన ఐటీడీఏ శ్రీలక్ష్మి గణపతి జాయింట్ లయాబిలిటీ గ్రూప్, భద్రాద్రి శ్రీరామ జేఎల్జీ గ్రూప్, దమ్మక్క జాయింట్ లయాబిలిటీ గ్రూప్ యూనిట్ మహిళలు రాష్ట్రపతి భవనక్కు వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, రమాదేవి, క్రాంతిలు పాల్గొన్నారు.

## భద్రాద్రి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఎన్నిక

**– అధ్యక్ష కార్యదర్శులుగా విజ్జిగిరి రాజా కిరణ్ , కొలిపాక నరసింహ స్వామి**

**– భద్రాచలంలో ఈ నెల 8, 9 తేదీలలో ఫ్లెక్స్ ప్రింటింగ్ బంద్**



*భద్రాచలం టౌన్, మార్చ్ 5(ప్రజాజ్యోతి ):*

భద్రాచలం డివిజన్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఎన్నిక పట్టణంలోని భూపతిరావు కాలనీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ అనుబంధ అసోసియేషన్ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . అసోసియేషన్ అధ్యక్షుడిగా విజ్జిగిరి రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్), కార్యదర్శిగా కొలిపాక నరసింహ స్వామి (సన్ ఫ్లెక్స్) తో పాటు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, క్యార్యదర్శు లు మాట్లాడుతూ ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్స్ ప్రింటింగుకి సంబంధించిన ముడిసరుకుల ధరలతో పాటు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ధరలను స్వల్పంగా పెంచడంతో పాటు ఈ విషయం ప్రజకు తెలవడం కొరకు ఈ నెల 8, 9 తేదీలలో భద్రాద్రిలో ఫ్లెక్స్ షాపులను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. కావున ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సభ్యులు రాధాకృష్ణ, దూది సతీష్, నజీర్, విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో పెట్రోల్ కలకలం



*భద్రాచలం, మార్చి 5 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అర్ధరాత్రి కొందరు వ్యక్తులు పెట్రోల్ తో సూపరింటెంట్ గది ని దగ్గం చేసేందుకు ప్రయత్నించినా వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపింది. దీనికి సంబంధించి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తన చాంబర్ ఎదుట గుర్తుతెలియని వ్యక్తి నిప్పంటించారని తెలుపుతూ. ఈ సంఘటనకు సంబంధించి భద్రాచలం పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పెట్రోల్ బాంబు దాడి అంటూ సోషల్ మీడియాలో వార్తలు తెగ వైరల్ గా మారడంతో కలకలం రేపింది.

## లాడ్జిల్లో ఎంట్రీ రిజిస్టర్లు మాయం

**–గతంలోనూ ఇదే తరహా ఘటన**

*భద్రాచలం టౌన్,మార్చి 5 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం పట్టణంలోని నాలుగు లాడ్జీల్లో ఎంట్రీ రిజిస్టర్లను గుర్తుతెలియని దుండగులు దొంగతనం చేశారు. గత ఏడాది డిసెంబర్ 25న ఉదయం 3.30, 4.30 సమయంలో ఇదే తరహాలో నాలుగు లాడ్జీల్లో ఎంట్రీ పుస్తకాలు చోరీకి గురయ్యాయి. పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశారు. తాజాగా బుధవారం తెల్లవారు జామున మరోమారు ఎంట్రీ రిజిస్టర్లు నాలుగు లాడ్జీల్లో చోరీకి గురవడంతో యజమానులు ఖంగుతిన్నారు. అసలు రిజిస్టర్లు ఎవరు దొంగతనం చేస్తున్నారో తెలియక తలలు పట్టుకుంటున్నారు. రిజిస్టర్లలో వచ్చిన కస్టమర్ పూర్తి వివరాలు, ఆధార్ నెంబర్లుతో సహా ఉంటాయి. సైబర్ కేటుగాళ్లు అనేక నేరాలకు పాల్పడే అవకాశం లేకపోలేదు. జరిగిన సంఘటనపై సీసీ పుటేజ్ ఆధారంగా భద్రాచలం సీఐని లాడ్జి యజమానులు కలిసి మరోమారు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తే నిజాలు వెలుగుచూసే అవకాశం ఉంది.

## వాటర్ మిలన్ వచ్చేసింది

*భద్రాచలం ,మార్చి 5,(ప్రజాజ్యోతి ):*

భద్రాచలం లో ఉదయం నుండి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు .దింతో భానుడు ప్రతాపాన్ని నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు పండ్ల రసాలను తాగడంతో పాటు పండ్లను తింటున్నారు. ఎండకాలంలో విరివిగా లభించే పుచ్చకాయ (వాటర్ మిలన్), కర్బూజ పండ్లు మార్కెట్లో విక్రయానికి వచ్చాయి. చలికాలం ముగిసి వర్షా కాలం ఆరంభం అయ్యేవరకు దాదాపు మూడున్నర నెలల పాటు లభించే ఈ పండ్లకు ఫుల్ గిరాకీ ఉంటుంది. వ్యాపారులు భద్రాచలం పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీస్,చర్ల రోడ్ ,బ్రిడ్జి రోడ్డుకు ఇరువైపులా పుచ్చకాయ , కర్బూజ పండ్లను అమ్ముతున్నారు. వాటిని కొనేందుకు జనం ఆసక్తి చూపుతున్నారు.



# ఇంటర్ పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా ప్రారంభం





**టేకులపల్లి,మార్చి 05,ప్రజాజ్యోతి :**

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పోటీ పరీక్షలో విద్యార్థుల సంఖ్య 110, పరీక్షకు106 విద్యార్థులు హాజరైనారు. 4 విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులను పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా పరీక్షించి సీసీ కెమెరా పర్యవేక్షణలో విద్యార్థులు పరీక్షలలో పాల్గొన్నారు.

# విద్యార్థి చదువుకు చేయూతనందించిన ముద్రగడ



**ఇల్లందు, మార్చి 5, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీలోని శేషగిరి బస్తి నివాసి కడెం సాంబామూర్తి కుమార్తె కడెం జీవనశ్రీ బిఎస్సి నర్సింగ్ 4వ సంవత్సరం చదువుతుంది. ఎగ్జామ్ ఫీస్ కట్టుకోలేని పరిస్థితిలో పరీక్ష ఫీజు చివరి తేదీ రోజున ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న టీఎస్ఎస్ఎఫ్ నాయకులు చాందావత్ రమేష్ బాబు, మట్టల రత్నాకర్ టిడిపి నేత ముద్రగడ వంశీని సంప్రదించి సహాయం చేయాలని వారి కుటుంబ పరిస్థితిని తెలియజేయడం జరిగింది. దింతో బుధవారం టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ వారి ఇంటికి వెళ్లి ఫోన్ పే ద్వారా రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. బాగా చదువుకోని పరీక్షలు మంచిగా రాసి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వంశీ ఆకాంక్షించారు. ఏదైనా భవిష్యత్తులో అవసరం ఉన్న తన సంప్రదించాలని కోరారు. ముద్రగడ వంశీ చేసిన సహాయనికి సాంబామూర్తి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత శ్యామ్ తీవారి, పొదిల శ్యామ్ సుందర్, చెలిమల బాబు, దాసరి గోపాలకృష్ణ, అయ్యోరి నాగరాజు, వినీత్ పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**బూర్గంపహాడ్,మార్చి 05(ప్రజా జ్యోతి ):**

ప్రభుత్వ అనుమతి లేకుండా ఆక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంగళవారం రాత్రి నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మాదినేని హరీష్ చెందిన ఏపి39 డివై9279 ట్రాక్టర్ను పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ చల్లా నాగేశ్వర్ రావును అధీనంలోకి తీసుకొని , ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ట్రాక్టర్ డ్రైవర్ చల్లా నాగేశ్వర్ రావు, ట్రాక్టర్ ఓనర్ మాదినేని హరీష్ లపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

# విద్యార్థులు జీవితంలో లక్ష్య సాధన కోసం కృషి చేయాలి



**ఇల్లందు, మార్చి 5, ప్రజాజ్యోతి:**

విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు నిరంతర కృషి చేయాలని ఐటిడిఏ డిడి మణెమ్మ, డిఎస్పి చంద్రభాను, ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్ లు తెలిపారు. బుధవారం ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు మండలంలోని రొంపెడు గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండి కన్న తల్లిదండ్రులు, చదువు నేర్పిన ఉపాధ్యాయులు, పుట్టిన ఊరికి మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యంపిడిఓ దన్ సింగ్, ఏటిడిఓ రాధమ్మ, జిసిడిఓ అలివేలు మంగతాయారు, నామా, రొంపేడు ప్రధానోపాధ్యాయురాలు పద్మ, చెన్నంగుల గడ్డ పాఠశాల హెచ్ఎం పద్మావతి, సిడిపిఓ అరుణ కుమారి, డిప్యూటీ వార్డెన్ భూక్య నాగేశ్వరరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## మహిళ ఉద్యోగులకు ఆటల పోటిలు

**టేకులపల్లి, మార్చి 05,ప్రజాజ్యోతి :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం సేవా అధ్యక్షురాలు వి .రమ ఆదేశాల మేరకు మహిళల ఉద్యోగులకు టేకులపల్లి సింగరేణి కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటిలలో గెలుపొందిన విజేతలకు మార్చి 8 వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో సేవా అధ్యక్షురాలు వి. రమ చేతుల మీదుగా ఇల్లందు జెకె కాలనీ సిఇఆర్ క్లబ్లో బహుమతులను ప్రజెంటేషన్ చేస్తారని సింగరేణి యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీవాణి, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, కమ్యూనికేషన్ కో అర్డినేర్ వేణు , మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళి, ఆర్థిక సహాయం అందజేత - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, మార్చి 05,ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలంలోని బోడ గ్రామానికి చెందిన అడప బిక్షమయ్య అనారోగ్యంతో బుధవారం చనిపోయారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సంతాపం తెలిపి, వారు తమ సొంత నిధులతో 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బోడు గ్రామానికి చెందిన పోదెం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయుడి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలు సమర్పించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ మండల నాయకులు ఈది గణేష్,వీరభద్రం మధు రెడ్డి,బానోత్ రవి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ లైట్స్ పంపిణీ

## గిరిజనుల కుటుంబాలలో వెలుగులు నింపిన లీవింగ్ శాక్రీఫీస్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ



**అశ్వారావుపేట,మార్చి 04, ప్రజాజ్యోతి:**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన రేగడ గ్రామంలో నివసిస్తున్న సుమారు 50 గిరిజన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ. 3,500 విలువ గల సోలార్ లైట్ కిట్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా కోయలగూడెం లీవింగ్ శాక్రిపీస్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ దేవ సహాయం తనయుడు థామస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ రేగాడ గ్రామంలో రూ 1.75 లక్షల విలువగల సోలార్ లైట్ కిట్స్ ను 50 కుటుంబాలకు అందించామని ,అవసరమైన వారికి సహాయం అందించడంలో మా లీవింగ్ శాక్రీఫీస్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ ఎప్పుడు ముందుంటుందన్నారు. దేవుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత మందికి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జక్కుల రాంబాబు, క్రిష్, సామేలు సామ్యేలు వెస్లీ, రవి, ఎమ్మెస్ రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవుల ఉపవాస దీక్షలు ప్రారంభం

## గుడ్ ఫ్రైడే వరకు కొనసాగనున్న కఠినమైనది దీక్ష రోజులు

## :ఫాదర్ యాకోబు, పాస్టర్ ఏసుపాదం



**ఆళ్ళపల్లి, మార్చి5, ప్రజాజ్యోతి**

మండల పరిధిలోని, ఆర్సిఎం, సిఎస్ఐ చర్చిలలోని బుధవారం ఘనంగా దీక్ష ఘడియలు ప్రారంభించడం జరిగిందని, పునీతులు పౌల్ పేతురు ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ గుజ్జర్లపూడి జయమణి ఏసుపాదంలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉపవాస దీక్షలు విభూది బుధవారం ప్రారంభమై, ఏప్రిల్ 18 వరకు 40 రోజుల లెంట్ డేస్ ఆచరణ విశిష్టత గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ వరకు. తనువు.మనసులను దేవునికి అర్పించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా 40 రోజుల కఠిన ఉపవాస దీక్షచేసి ,ప్రతి క్రైస్తవుడు తనలో ఉన్న అహంభావాన్ని స్వార్థాన్ని గర్వాన్ని అసూయ, పగ, ద్వేషం వదిలి తోటివారితో సౌమ్యలుగా ఉంటూ మానవులకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశులు నాగేశ్వరరావు, అంతోని, రాములు, ఇవాంజెలిస్ట్ మల్లిపెద్ది ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, సెక్రెటరీ కన్నయ్య, ట్రెజరర్ నిట్ట వెంకన్న, జోసెఫ్, చిరంజీవి, కరకపల్లి చంటి సుధాకర్, దాసు, బాబు, సునీత, మమత, పరమ సులోచన, సుగుణ, మంగ, లలిత, జయమ్మ, యేసుమని, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రందిది ప్రజా వ్యతిరేక బడ్జెట్

**బడ్జెట్ పై కేంద్రం పునరాలోచించాలి**

**ప్రజలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు బడ్జెట్లో చేర్చాలి**

**కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తే చూస్తూ ఊరుకోం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**జల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన**



*కొత్తగూడెం , మార్చి 05, ప్రజాజ్యోతి :*

కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్నవర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలయాల నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పేదలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రంకు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మూడు శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాద పన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు, రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉధృతిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వర్రావు, న్యూ డిమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్ ధర్నానుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, లిక్కి బాలరాజు, కె బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందుకూరి, నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మి, జె సీతారామయ్య, ఉమ, అలీముద్దీన్, ఏం రాజశేఖర్, నక్కా లావణ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో పొదెం వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

**జిల్లా అధ్యక్షులు జి. హరిలాల్**



*టేకులపల్లి,మార్చి 05, ప్రజాజ్యోతి:*

టేకులపల్లి మండలంలోని కుంటల్ల, అందుగులగూడెం, మంగళి తండా, ఎర్రాయిగూడెం పాఠశాలలో సుమారు 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అనేక మంది విద్యార్థిని, విద్యార్థులకు విద్యనందించి విద్యాబుద్ధులు నేర్పిన పొదెం వెంకటేశ్వర్లు సేవలు ఉపాధ్యాయ వృత్తిలో తోటి ఉపాధ్యాయులుగా మరువలేనివని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) టేకులపల్లి మండల అధ్యక్షులు బి.రామరాజు అన్నారు. టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.రామరాజు ఆధ్వర్యంలో బుధవారం సంతాప సభ నిర్వహించారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదెం వెంకటేశ్వర్లు అకాల మరణం మండల విద్యాశాఖకు అదేవిధంగా టిపిటిఎఫ్ కు, వారి కుటుంబానికి తీరని లోటని,వారి కుటుంబంలో వారు లేని లోటును ఎవరు పూడ్చలేరని అన్నారు.వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ను ఇప్పించుటలో టిపిటిఎఫ్ టేకులపల్లి మండల శాఖ, జిల్లా శాఖ సహకరిస్తుందని తెలిపారు. ఈ సంతాప సభలో ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పూలమాలతో వారి చిత్రపటానికి నివాళులర్పించి,మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో టిజి టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, మండల ఉపాధ్యక్షులు పూనెం నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్ వాసం భాస్కరరావు, టీఎస్ యుటీఎఫ్ జిల్లా నాయకులు పూనెం బాలరాజు, వెంకటేశ్వర్లు సతీమణి సుజాత, కుటుంబ సభ్యులు చంద్రయ్య, శ్రీనివాస్, ముత్తయ్య, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రంలో డీఎస్పీ తనిఖీలు

*టేకులపల్లి,మార్చి 05,ప్రజాజ్యోతి :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు పక్కడ్బందీగా జరిగే విధంగా చూసుకోవాలని టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ పోలీసు సిబ్బందికి, కళాశాల సిబ్బందికి సూచించారు.



# ఆశ్రమ పాఠశాల సందర్శించిన ఎమ్మార్వో



*భద్రాచలం టౌన్, మార్చ్ 5(ప్రజాజ్యోతి )*

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ జితేష్ ఆదేశాల మేరకు భద్రాచలం తహశీల్దార్ శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అయన పాఠశాల గల కిచెన్ షెడ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వసతులు గురించి అడిగి తెలుసుకుని విద్యార్థినులతో కలసి భోజనం చేశారు . ఈ కార్యక్రమంలో ఆస్ఐ నరసింహారావు, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి పాల్గొన్నారు.

# అంగన్ వాడీ పిల్లలకు టీం సంభవ ఫౌండేషన్ వితరణ




*కొత్తగూడెం, మార్చి 05, ప్రజాజ్యోతి :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మణుగూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పినపాక సెక్టార్ నందుగల తోగూడెం అంగన్వాడి కేంద్రం నందు పిల్లలు పడుకోవడానికి చాపలు లేక బాలమృతం సంచులు వేసి పడుకుంటున్నారని తెలిసి టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ సభ్యులు చందన్ పిల్లల కోసం బుధవారం కార్పెట్ పంపించడం జరిగింది ఫౌండేషన్ తరపున రూప్లా నాయక్ తీసుకుని రావడం జరిగింది పిల్లల బాధని అర్థం చేసుకొని కార్పెట్ పంపించినందుకు టీం సంభవ పౌండేషన్ ఫౌండర్ సద్గురు నాథ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడీ టీచర్ అనంతలక్ష్మి. ఆయా లక్ష్మి. గ్రామస్తులు. శ్రీశైలం, జాపయ్య, మానస, కాంతమ్మ ,శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొని ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న పశువుల పట్టివేత



*టేకులపల్లి, మార్చి 05,ప్రజాజ్యోతి :*

పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు బుధవారం ఉదయం 6 గంటల సమయంలో పట్టుకున్నారు. ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్ 04 యు డి 18 37 నెంబర్ గల అశోక్ లేలాండ్ ట్రాలీలో అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు కోడెదూడలు ఉన్నట్లు గుర్తించి, వాటిని స్వాధీన పరుచుకొని, పాల్వంచ అన్నపూర్ణ గో సంరక్షణ సమితికి అప్పగించారు. అక్రమంగా తరలిస్తున్న పశువులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.